హైదరాబాద్ వార్త

తెలంగాణను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దుతాం

మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్

బుద్ధ విహార ట్రస్ట్ లోగోను ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

రవీంద్రభారతి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : రాష్ట్రంలోని ప్రతీ జిల్లాకు ప్రకృతి సౌందర్యంతోపాటు చారిత్రాత్మక నేపథ్యం ఉందని, త్వరలో తెలంగాణ రాష్ట్రాన్ని పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దుతామని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడాశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం మధ్యాహ్నం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో రాచకొండ బుద్ధ విహార్‌ట్రస్ట్, ట్రస్ట్ లోగోను పల్లె రవికుమార్, లయన్ కిరణ్, జాగటి ఖాసిం, మేనేజింగ్ ట్రస్టీ గిరి నర్సింహ, వంగాల అమరేందర్‌రెడ్డి తదితరులతో కలిసి బుద్ధుడి విగ్రహానికి పూలమాలవేసి ఘననివాళులర్పించి జ్యోతిప్రకాసనంచేసి ప్రారంభించి ప్రసంగిస్తూ అన్నారు. నల్గొండ జిల్లా శివన్నగూడ అంతంపేట గ్రామాల మధ్య ప్రధాన రోడ్డు వద్ద కొండపై బుద్ధుడి విగ్రహాన్ని నెలకొల్పడమైందని, శివన్నగూడ గ్రామిని చెందిన గిరి నర్సింహ బుద్ధుడి విగ్రహం ఏర్పాటు కోసం తన 3 ఎకరాల భూమిని ఇవ్వడం హర్షదాయకమన్నారు. భవిష్యత్తులో బుద్ధవిగ్రహం ఏర్పాటు చేసిన ప్రాంతం అద్భుత పర్యాటక కేంద్రగా రూపుదిద్దుకొనే అవకాశముందని, భావితరాలకు గౌతమ బుద్ధుని బోధనలు, ఆలోచనలు ప్రచారంచేసి, అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున తన పూర్తి సహాయసహకారాలు అందిస్తామని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హామీనిచ్చారు. పల్లె రవికుమార్ మాట్లాడుతూ శివన్నగూడెం శివారులోని బుద్ధవిగ్రహ ప్రాంతాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని, వచ్చే మే నెలో బుద్ధుడి జయంతిని వైభవోపేతంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీజెఎఫ్ కార్యదర్శి ప్రకాష్, నర్సింహ, మహేష్, వెంకన్న, బాలకృష్ణారెడ్డి, శరత్, ప్రవీణ్‌రెడ్డి, రాముయాదవ్, ప్రకాష్, శివన్నగూడెం గ్రామస్తులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంపై చిక్కడపల్లి పోలీసులను నివేదిక కోరిన అగ్నిమాపక శాఖ

రూ.కోటి వరకు అంచనా ఉండవచ్చునని అనుమానం

అన్ని వివరాలు సేకరిస్తున్నాం : హైదరాబాద్ జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఎం.శ్రీనివాస్‌రెడ్డి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లిలో విఎస్టీ సమీపంలో గోదాముల్లో జరిగిన అగ్నిప్రమాదంపై తెలంగాణ రాష్ట్ర అగ్నిమాపక శాఖ విచారణను వేగవంతం చేసింది. ఈ ప్రమాదం ఎలా జరిగింది, ప్రమాదవశాత్తు జరిగిందా,షార్ట్‌సర్క్యూట్ కారణంగా జరిగిందా లేదా గాలి తీవ్రతతో ప్రమాదం సంభవించిందా అనే కోణంలో దర్యాప్తును చేపట్టడం జరిగిందని హైదరాబాద్ జిల్లా అగ్నిమాపక అధికారి ఎం.శ్రీనివాస్‌రెడ్డి వివరించారు. ఇంకా ఏవైనా కారణాలతో జరిగిందా అనే అంశాలను తెలుపుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చిక్కడపల్లి పోలీసులను సరైన నివేదనను అందించాలని కోరడం జరిగిందని, వారు ఇచ్చే నివేదిక ఆధారంగా తమ దర్యాప్తు ఉంటుందని వివరించారు. భరత్‌కుమార్ అగర్వాల్, రవీందర్‌సింగ్‌తో ఆటు మరో వ్యక్తికి చెందిన ఎలక్ట్రిక్ లైట్స్ ఇతర వస్తూవులతో ఉన్న సుగుణ స్పాంజ్ అండ్ అండ్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్, హరి ఫెరో అల్లాయిస్ ప్రైవేట్ లిమిటెడ్, సుగుణ మెటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సమీపంలోఉన్న గోదా ముల్లో డెకరేషన్‌కు ఉపయోగించే బట్టలు, ఫైబర్, థర్మకోల్ వంటి వస్తూవులు అగ్నికి ఆహూతైన విషయం తెలిసిందే. కాగా అగ్నిప్రమాదం జరిగిన తర్వాత ముగ్గురు వ్యక్తులు నష్టం వివరాలు తెలిపారని, ఒకరు రూ.50 లక్షలు, మరొకరు రూ.20లక్షలు నష్టం జరిగిందని తమకు తెలిపారని, విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ అని కొందరు, గాలితీవ్రత ఎక్కవ కారణంగా ఈ ప్రమాదం జరిగిందని తెలుపుతున్నారని, ఇవన్నీ క్రోడీకరిస్తూ సరైన నివేదిన అందించాలని చిక్కడపల్లి ఏసీపీతో పాటు, ఇన్‌స్పెక్టర్‌లను తెలపడం జరిగిందని అన్నారు.

మంచి విద్య బోధన అందించాలి : మంత్రి హరీష్‌రావు

భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు హరీష్ రావు,సబితా ఇంద్రారెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి,నిరంజన్ రెడ్డి

చార్మినార్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో రెడ్డి హాస్టల్ వసతి గృహంలో తగిన వసతులు నెలకొల్పి మంచి విద్యబోధన అందించాలని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు.బుద్వేల్ మానస హిల్స్‌లో జరిగిన రాజ్ బహదూర్ వెంకట్రామ్ రెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ నూతన వసతి గృహ నిర్మాణానికి ఆయన రాష్ట్ర మంత్రులు సబితా ఇంద్రారెడ్డి,నిరంజన్ రెడ్డి,ప్రశాంత్‌రెడ్డితో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్ బహదూర్ వెంకట్రామ్ రెడ్డి స్థాపించిన ఎడ్యుకేషనల్ సొసైటీ విస్తరణలో భాగంగా కొత్త భవనానికి భూమి పూజ జరగటం సంతోకరమైన విషయమని తెలిపారు.తక్కువ ఖర్చుతో ఉన్నత విద్యను అందించేందుకు ప్రపంచ స్థాయి విద్యా సంస్థ వసతి గృహ సముదాయాన్ని ఏర్పాటు చేయటం కోసం 15 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించి ముఖ్యమంత్రి కేసిఆర్ గొప్ప మనసును చాటుకున్నారని ఆయన తెలిపారు. మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ రాజ్ బహదూర్ వెంకట్రామ్ రెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ఎంతో మంది మేధావులు, నాయకులను అందించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ చైర్మన్ సునీతా లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ వాణిదేవి,ఎమ్మెల్యేలు టి.ప్రకాష్‌రెడ్డి,మధన్‌రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ శ్రీధర్‌రెడ్డి,రాజ్ బహదూర్ వెంకట్రామ్ రెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ట్రస్ట్ అధ్యక్షులు లక్ష్మీ కాంత్‌రెడ్డి, కార్పొరేటర్ పొడవు అర్చన జయ ప్రకాష్,బిఆర్ఎస్ నాయకులు కొలను సుభాష్ రెడ్డి,రాదాశ్యామ్, పలుగు చెరువు మహేష్ పాల్గొన్నారు.

బస్ కిందపడి రియల్ ఎస్టేట్ వ్యాపారి మృతి

మెహిదీపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : బస్ కిందపడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన లంగర్‌హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ రాజు కథనం ప్రకారం.. గోల్కొండ ప్రాంతానికి చెందిన నిజాముద్దీన్ (50) రియల్ ఎస్టేట్ వ్యాపారి. అయితే శుక్రవార ఉదయం పది గంటల ప్రాంతంలో లంగర్‌హౌస్ మిల్టరీ ఆసుపత్రి ఎదురుగా ఉన్న దర్గా సమీపంలో ప్రధాన రహదారిపై అటువైపుగా ఎంజిబిఎస్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మెహిదీపట్నం నుంచి తాండూరు వైపు వెల్తున్న బస్సు కిందపడి నిజాముద్దీన్ తీవ్ర గాయాలయ్యాడు. వెంటనే ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు ఎస్ఐ రాజు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అయితే తన తప్పిదం ఏమీ లేదని, కావాలనే బస్ కింద పడ్డాడని బస్సు డ్రైవర్ వెంకటయ్య తెలిపారు. బస్ కింద కావాలనే పడ్డాడా లేక బస్సు తగిలిందా అనే కోణంలో సీసీ పుటేజ్‌ల ద్వారా పోలీసులు పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రతిభను వెలికితీయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులదే

విజిలెన్స్ డిఎస్పీ మహాంకాళి రామూర్తి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: పిల్లల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు (విజిలెన్స్) మహాంకాళి రామూర్తి అన్నారు. ప్రతిభ అనేది ఎవరి సొత్తు కాదని, అది అందరిలో దాగి ఉంటుందని అన్నారు. సృజనాత్మక అంశాలను, వివేకాత్మకమైన శక్తిని బయటకు తీసుకురావాలని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలు విద్యతో పాటు అన్నిరంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని అన్నారు. శుక్రవారం బాగ్ లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో శ్రీచైతన్య పాఠశాల(నల్లకుంట) వార్షికోత్సవ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం సతీష్, ఎగ్జిక్యూటివ్ డీన్ సనం జీ కోఆర్డినేటర్ రాజేంద్రప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్, ఇంచార్జ్‌లు, డీన్‌లు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చిన్నాచితకా రోగానికి.. యాంటీ బయాటిక్స్

దీని వాడకంవల్ల నిజంగా జబ్బు నివారణకు మందులు పనిచేయవంటున్న నిపుణులు

హైదరాబాద్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : తుమ్మినా దగ్గినా నీరసమున్నా ఆయాసమున్నా వొళ్ళు నొప్పులు వైరల్ జ్వరం ఏదైనా ఒక్కటే మందు.. యాంటీబయాటిక్. ఇలా చిన్నాచితకా రోగానికి యాంటీబయాటిక్స్ విచ్చలవిడిగా వాడటం చాలామందికి అలవాటై పోతుంది. చివరి అస్త్రంగా వాడాల్సిన వాటిని తొలిదశలోనే వాడేస్తున్నారు. వైద్యులు సూచించక పోయినా కొందరు సొంతంగా వాడుతున్నారు. ఇది ఆందోళన కలిగించే అంశమని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఇలా ఇష్టారాజ్యంగా యాంటీబయాటిక్స్ వాడటం వల్ల నిజంగా అవసరమైనప్పుడు వాడినా అవి పనిచేయని పరిస్థితి నెలకొనే ప్రమాదం ఉందని చెబుతున్నారు. అంటే అప్పటికే మనుషుల్లో వ్యాధులకు కారణమయ్యే సూక్ష్మ క్రిములకు యాంటీబయాటిక్స్‌ను తట్టుకునే శక్తి (యాంటీబయాటిక్స్ రెసిస్టెన్స్) వచ్చి ఉంటుందన్న మాట. వ్యవసాయ పంటలకు విచ్చలవిడిగా పురుగుమందులను (యాంటిబయాటిక్స్) చల్లుతున్నారు. అధిక పాల ఉత్పత్తి కోసం పాడి పశువులకు ఇంజెక్షన్‌లు (యాంటీబయాటిక్స్) ఇస్తున్నారు. ఈ విధమైన ఆహారం, పాలు తీసుకోవడం ద్వారా అప్పటికే మానవ శరీరంలో అధిక శాతం యాంటీబయాటిక్స్ ఉంటున్నాయని అధ్యయనాలు స్పష్టం చేస్తుండటం గమనార్హం.

దేశంలో 2022లో 85 రకాలకు సంబంధించిన 280 కోట్ల యాంటీబయాటిక్స్ ప్యాక్‌లు అమ్ముడుపోయినట్లు లాన్సెట్ జర్నల్ తెలిపింది. పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా, బోస్టన్ యూనివర్సిటీ ఆఫ్ పబ్లిక్ హెల్త్ యాంటీయబాటిక్స్ పై చేసిన అధ్యయనం ఇటీవల లాన్సెట్‌లో ప్రచురితమైంది. ఇందులో 28 యాంటీబయాటిక్స్‌ను అత్యవసర మందుల జాబితాలో పెట్టారు. మిగితావి సాధారణ జాబితాలో ఉన్నాయి. కేంద్ర ఔషధ నాణ్యత నియంత్రణ సంస్థ (సీడీఎస్‌సీవో) అనుమతి ఇచ్చిన యాంటీ బయాటిక్స్ కేవలం 19 శాతమే కాగా మిగిలిన 81 శాతం రాష్ట్రాల ఔషధ నియంత్రణ సంస్థల పరిధిలో అమ్ముతున్నారు. వాస్తవానికి దేశంలోని చాలా కాంబినేషన్ యాంటీబయాటిక్స్‌ను వాడొద్దని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్పింది. రెండు మూడు రకాలకు చెందిన యాంటీబయాటిక్స్‌ను కలిపి (కాంబినేషన్) వాడటం సరైందికాదని పేర్కొంది. కాంబినేషన్ మందులను కుష్ఠు, క్షయ వంటి వ్యాధులకు వాడాలి కానీ మన వద్ద చిన్న చిన్న రోగాలకు కూడా కాంబినేషన్ ఔషధాలు వాడుతున్నా రు. ఒకటి అవసరమైనచోట రెండు వాడటం వల్ల కూడా ఆ మందు పనిచేయని పరిస్థితి వస్తుంది. అయినా కంపెనీలు ఇష్టమొచ్చినట్లుగా మార్కెటింగ్ చేసుకుం టున్నాయి. ఔషధ నియంత్రణలో ఉన్న లోపాలను ఆధారం చేసుకొని దందా నిర్వహిస్తున్నాయి. అమ్ముడవుతున్న యాంటీబయాటిక్స్‌లో 90 శాతం ప్రైవేటు ఆసుపత్రులు, ప్రాక్టీషనర్‌లు రాస్తున్నవేనని అధ్యయనం తేల్చి చెప్పింది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజా అధ్యయనం ప్రకారం మన దేశంలో మాంసం, పాలు, పాల పదార్థాలు, గుడ్లు, వివిధ రకాల పంటల (ఆహార పదార్థాలు) వినియోగం ద్వారా 80 శాతం యాంటీబయాటిక్స్ మానవ శరీరంలోకి వెళ్తున్నాయని తేల్చింది. చర్మానికి సంబంధించిన ఇన్ఫెక్షన్‌లు బ్లడ్ ఇన్ఫెక్షన్‌లుగా మారితే అక్కడున్న పెన్సిలిన్‌కు సంబంధించిన యాంటీబయాటిక్‌కు లొంగని పరిస్థితులు 65 శాతం ఉంటున్నట్లు తెలిపింది. దీంతో డోసు ఎక్కువున్న యాంటీబయాటిక్స్ వాడాల్సిన పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. అలాగే ఉదర ఇన్ఫెక్షన్ బ్లడ్ ఇన్ఫెక్షన్‌గా మారితే 85శాతం ఉంటున్నట్లు పేర్కొంది.యాంటీబయాటిక్స్ విచ్చలవిడిగా వాడటానికి ఇన్ఫెక్షన్‌లే ప్రధాన కారణం. ఇప్పటికే 54శాతం ఇళ్ళల్లో శుచీ శుభ్రత పాటించడం లేదు. సబ్బుతో చేతిని కడుక్కోలేని స్థితి ఉన్న ఇళ్ళు 32 శాతం ఉన్నాయి. నీటి వసతి లేని ఆసుపత్రులు 6 శాతం ఉన్నాయి. పారిశుద్ధ్యం సరిగా పాటించని ఆసుపత్రులు 22 శాతం ఉన్నాయి. వ్యర్థాలను సరిగా నిర్వీర్యం చేయని ఆసుపత్రులు 27 శాతం ఉన్నాయి. ఇలాంటి కారణాల వల్ల చాలా రకాల యాంటీబయాటిక్స్‌కు లొంగని, మొండి ఇన్ఫెక్షన్‌కు కారణమైన బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్‌లు రాకుండా నిరోధించేందుకు ఈ వ్యాక్సిన్‌లు ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో రూపుదిద్దుకుంటున్నాయని వైద్యులు తెలిపారు.

ఘనంగా సమతా కుంభ్-2023 బ్రహ్మోత్సవాలు

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం శ్రీరామనగరంలోని సమతామూర్తి స్ఫూర్తి కేంద్రం ప్రాంగణంలో సమతా కుంభ్-2023 బ్రహ్మోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించగా.. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. 14వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరగనున్నాయి.

గాంధీనగర్ డివిజన్‌లో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన కార్పొరేటర్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్ పరిధిలోని ఉల్లిగడ్డబస్తీనుంచి వరాల పోచమ్మ దేవాలయం వద్ద రూ.8.07లక్షలతో నిర్మించతలపెట్టిన నూతన వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర బిజెపి నాయకులు ఎ.వినయ్‌కుమార్, బిజెపి డివిజన్ అధ్యక్షుడు రత్నాసాయిచంద్, నేతలు శ్రీకాంత్, నవీన్‌కుమార్, ఆకుల సురేందర్, శ్రీనివాస్, సురేశ్, హరీష్, శివకృష్ణ, శివ, బస్తీవాసులు శివకుమార్, సురేందర్, సల్లావుద్దీన్, హర్షగౌడ్, అవినీథర్‌గౌడ్, మహిళలు, రేఖ, షేక్ మస్తానీ, సంగమ్మ, బిబస్సా, రాధిక తదితరులు పాల్గొన్నారు. స్థానికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రోడ్డు నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టాలని కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్ జిహెచ్ఎంసి డీఈఈ సన్నీ కోరారు. స్థానికంగా జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు కూడా సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరారు.

గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్‌లో గుర్తింపు కరవు

టిఆర్ఎస్ నుంచి బిఆర్ఎస్‌గా మారినప్పటికి గుర్తింపు లేదని ఆవేధన పడుతున్న ఉద్యమ నేతలు

గోషామహల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: గోషామహల్ నియోజకవర్గంలోని టిఆర్ఎస్ గులాబీలో ఉద్యమనాయకులు, వివిధ పార్టీల నుంచి వచ్చిన నాయకులకు పచ్చగడ్డివేస్తే భంగుమంటుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి టిఆర్ఎస్ అధికారం చేపట్టి తొమ్మిది సంవత్సరాలు దాటి పదవ సంవత్సరంలోకి అడుగు పెట్టిన్నప్పటికి. నియోజకవర్గంలో 2020 ముందు సంవత్సరంలో ముగ్గురు టిఆర్ఎస్ కార్పొరేటర్లు ఉండగా, ప్రస్తుతం ఒక కార్పొరేటర్‌గా లేడు. ముగ్గురికి గ్రూపు తగాదాల మూలంగా ముగ్గురు ఓటమి చెందారు.ఆయా డివిజన్‌లలో పాదయాత్రలు చేసి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం లేదని,ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీలోని నాయకులు అంటున్నారు. 2018లో పోటిచేసి ఓటమి చెందిన టిఆర్ఎస్ అభ్యర్థి ప్రేమ్ సింగ్ రాథోడ్ కొనసాగుతున్నారు. గోషామహల్ నియోజక వర్గానికి పెద్ద దిక్కుగా అభివృద్ధి పనుల కోసం గోషామహల్ నియో జకవర్గం బిఆర్ఎస్ నాయకులు తరుచుగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు వద్దకు వెళ్లి అభివృద్ధి పనులతోపాటు సంక్షేమ పథకాలను మంజూరు అయ్యే విధంగా అధికారులకు చెప్పించుకుం టున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దాదాపు పద సంవత్సరాలకాలం అవుతున్నప్పటికి ఇప్పటి వరకు గోషామహల్ నియోజకవర్గం నుంచి నాటి టిఆర్ఎస్, నేటి బిఆర్ఎస్‌గా ఏర్పడినప్పటికి ఉద్యమ నేతలకు ప్రభుత్వ సంస్థలో నామినేటెడ్ పదవుల్లో డైరెక్టర్‌గాను, చైర్మన్ పదవి కల్పించలేదని వాపోతున్నారు. కాంగ్రెస్,టిడిపి, బిజెపి నుంచి వచ్చి పార్టీలో చేరిన వారు సమన్వయం లేకుండా పోయింది. ఎవరికివారే యమునా తీరే అనేచందంగా మారింది. తెలంగాణ ఉద్యమకారులు ఆర్వీమహేందర్‌కుమార్, బిజ్జెనీశ్రీనివాస్, అడ్వకేట్ రాజశేఖర్ అసం తృప్తితో ఉన్నారు. బిఆర్ఎస్ నాయకులు, ఆదిత్యట్రస్ట్ చైర్మన్ నందకిషోర్ వ్యాస్, ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్, ఆర్వీమహేందర్‌కుమార్, గడ్డం శ్రీనివాస్ యాదవ్, గడ్డం అశీష్‌కుమార్‌యాదవ్, సంతోష్‌గుప్త, మాజీ కార్పొరేటర్లు ముఖేష్‌సింగ్, పరమేశ్వరిసింగ్‌లతోపాటు మహిళా నాయకురాలు శీలం సర్వసతి కూడా తాను ఎమ్మెల్యే టిక్కెట్ రేసులో ఉన్నట్లు ప్రచారం చేసుకుం టున్నారు. గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్‌గా కొనసాగుతున్న ప్రేమ్‌సింగ్ రాథోడ్‌కు కొందరు సమాచారం ఇవ్వకుండా పార్టీ కార్యకలాపా లను నిర్వహిస్తున్నారు. నామినేటేడ్ పదవులు, డైరెక్టర్ పదవులు ఉద్యమ కారులకు దక్కలేదని వాపోతున్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చిన గోడ దూకేం దుకుగాను కొందరు సిద్దంగా ఉన్నట్లు తెలిసింది.పార్టీకోసం పని చేస్తున్నా తమకు పదవులు దక్కడంలేదని వాపోతున్నారు. కేవలం సభలు, సమావేశా లకు రప్పించడం. అటు తరువాత మరిచిపోవడం పరిపాటిగా మారిందని అంటున్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ పరంగా జరిగే కార్యక్రమాలకు మంత్రి పదవి హోదాలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ వస్తున్నారు. ఈ నియోజకవర్గంపై మంత్రి తలసాని ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. రెండుసార్లు బిజెపి పార్టీ నుంచి గెలిచిన రాజాసింగ్‌ను ఎదురుకొనేందుకు బలమైన అవసరం ఎంతైనా ఉంది. రాజాసింగ్‌ను ఓడించా లంటే రాజకీయ ఎత్తులు, పైఎత్తులు వేయాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉంది. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ గోషామహల్ నియోజక వర్గానికి తరుచుగా రావడం చూస్తే ఈ సారి జరిగే ఎన్నికల్లో గోషామహల్ నియోజక వర్గం నంచి బిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో ఉంటాడని పుకార్లు, షీకార్లు చేస్తున్నా యి. ఈ సంవత్సరం మే, జూన్‌లో ఎన్నికలు వచ్చే అవకాశాలు కూడా అధికంగా ఉన్నాయి. ఒక వేళ్ల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ గోషామహల్ నియోజకవ ర్గం నుంచి బరిలో ఉంటే బిజెపి, కాంగ్రెస్‌పార్టీలు తలసాని ఎత్తులు,పైఎత్తులను తట్టుకోలేరు.

డబ్బులు తీసుకొని ఇవ్వనందుకు హత్య

జియాగూడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: చిన్న నాటి స్నేహితులే ఓ స్నేహితున్ని కత్తులతో నడిరోడ్డుపై వెంటాడి హత్య చేసి తప్పించుకు తిరుగుతున్న ముగ్గురు నిందితులను ఎట్టకేలకు కుల్సుం పురా పోలీసులు అరెస్ట్ చేసి వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోషామహల్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ సతీష్‌కుమార్ మాట్లాడుతూ అంబర్‌పేట్ ప్రాంతానికి చెందిన సాయినాథ్(28) వృత్తి రీత్యా గ్లాస్ కట్టింగ్ కార్పెంటర్‌గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.కాగా జియాగూడ ప్రాంతానికి చెందిన ఆకాష్ ఇద్దరు స్నేహితులే జాంబాగ్ లోని వివేకవర్ధిని పాఠశాలల్లో చదువుకున్నారు.సాయి నాథ్ వ్యాపారం కోసం ఆకాష్ నుండి లక్ష రూపాయలు వడ్డికి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. సాయినాథ్ తీసుకున్న డబ్బులు ఇవ్వకపోగా తొటి స్నేహితుల వద్ద ఆకాష్ గురించి అవహేళన చేసేవాడన్నారు.నీకు దమ్ముంటే నా వద్ద నుండి లక్ష రూపాయలు వసూలు చేయాలని సవాలు విసిరారు.దీనితో ఆకాష్ ఒక్కసారిగా ఆవేశానికి లోనైయ్యాడు. ఎలాగైనా సాయి నాథ్ హత్యచేయాలని కక్షపెట్టుకుని ఆకాష్ మరో ఇద్దరు స్నేహితులతో చర్చించుకున్నాడు. ఎలాగైనా కెజిఎఫ్ సినిమాలో హీరోలా ఫేమస్ కావాలని ఆషా పెట్టుకున్నాడు అందరూ చూస్తుండగా సాయినాథ్‌ను నడిరోడ్డుపై స్నేహితులతో వెంటాడి కత్తులతో హత్య చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. హత్యకు ఉపయోగించిన రెండు కత్తులు,1 రాడ్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.కుల్సుంపురా ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ దర్యాప్తు చేస్తున్నారు.

బెట్టింగులకు అలవాటుపడి చోరీలు

సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అరెస్ట్.. స్కూటీ, రెండు తులాల బంగారం స్వాధీనం

నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న ఎసిపి చంద్రశేఖర్

నిజాంపేట్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: బెట్టింగులకు అలవాటుపడి చేసిన అప్పులు తీర్చడానికి దొంగతనాలకు పాల్పడుతున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని అదుపులోకి తీసుకున్న సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఈ సందర్భంగా శుక్రవారం బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసీపీ చంద్రశేఖర్ నిందితుడి వివరాలు వెల్లడించారు. శ్రీకాకుళం పాతపట్నంకు చెందిన సావన మనోజ్‌కుమార్(22) ఎంబీఏ పూర్తిచేసి సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేసుకుంటూ ప్రగతినగర్ లేక్‌వ్యూ కాలనీలో నివాసం ఉంటున్నాడు. మనోజ్‌కుమార్ క్రికెట్ బెట్టింగులకు అలవాటు పడి తెలిసినవారందరి దగ్గర 5,10శాతాలకు వడ్డీలకు అప్పుతీసుకొని బెట్టింగుల్లో పోగొట్టుకున్నాడు. అప్పులను తీర్చేందుకు, బెట్టింగుల్లో పాల్గొనడానికి సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో దొంగతనాలు ప్రారంభించాడు. ఈ క్రమంలో నిజాంపేట్ శ్రీబాలాజీ రెసిడెన్సీలో నివాసం ఉంటున్న వృద్ధురాలు స్వర్ణలత సాయిబాబా గుడికి వెళ్ళి ఇంటి తిరిగి వస్తున్న సమయంలో మనోజ్ మార్గ మధ్యంలో అడ్డగించి ఇల్లు అద్దెకు ఇవ్వాలని అడుగుతూ ఆమె ఇంటి వరకు వెంబడించాడు. స్వర్ణలత ఇంటి లిఫ్ట్ వరకు చెరుకోగానే మెడలోంచి గొలుసును దొంగలించి పరారయ్యాడు. ఈ విషయమై పోలీసులకు స్వర్ణలత ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన పోలీసులు శుక్రవారం కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధి శంషీగూడ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకొని మియాపూర్‌లో దొంగలించిన స్కూటీ,రెండున్న తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని నుంచి వివరాలు సేకరించి తదుపరి విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

శంకరనారాయణ రచించిన 'విదేశాల్లో హాస్యావధానం' గ్రంథావిష్కరణ

విదేశాల్లో హాస్యావధానం' గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న కొల్లేటి దామోదర్‌గుప్త, కళావిఎస్.జనార్దనమూర్తి తదితరులు

శంకరనారాయణ రచించిన 'విదేశాల్లో హాస్యావధానం' గ్రంథావిష్కరణ సభ శుక్రవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్ద

రాజకీయాలకు అతీతంగా అంబర్‌పేట అభివృద్ధి

ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

తిలక్‌నగర్‌లో డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, చిత్రంలో కార్పొరేటర్ ఎన్.అమృత

హైదరాబాద్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : రాజకీయాలకు అతీతంగా అంబర్‌పేట నియోజకవర్గంలో అభివృద్ధి పనులను చేపడుతున్నామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. శుక్రవారం నల్లకుంట డివిజన్, తిలక్‌నగర్‌లో స్థానిక కార్పొరేటర్ ఎన్.అమృతతో కలిసి ఎమ్మెల్యే ఫండ్ కింద 27లక్షల వ్యయంతో చేపట్టిన డ్రైనేజీ పైప్ లైన్ పనులను ప్రారంభించారు. అంతకు ముందు ఈ సందర్భంగా స్థానిక కాలనీలో పర్యటించి ప్రజల సమ స్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబర్‌పేట డివిజన్‌లో తాను ఎమ్మెల్యే కాకముందు అనేక సమస్యలు నెలకొన్ని ఉన్నాయని చెప్పారు. నియోజకవర్గంలోని సమ స్యల న్నింటిని సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ల దృష్టికి తీసుకొచ్చి దశలవారిగా సమస్యలను పరిష్క రిస్తు న్నామని చెప్పారు. నియోజకవర్గంలో ఎక్కడ సమస్యలు నెలకొన్ని తన దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కరానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టిఆర్ఎస్, బిజెపి నేతలు, స్థానిక బస్తీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

ఎర్రోళ్ల శ్రీనివాస్

5వ వార్డు సంజీవయ్య నగర్‌లో కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించిన మెడికల్ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్, చిత్రంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ వెంకట్ తదితరులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రతి పేదవాడికి మెరుగైన ఉచితవైద్యం అందించాలన్న దృఢసంకల్పంతో బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని టీఎస్.ఎం.ఎస్.ఐడిసి చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం 5వ వార్డు సంజీవయ్య నగర్ వీకర్ సెక్ష్న్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగుశిబిరాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్పొరేట్ ఆసుపత్రుల కంటే దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులు పనిచేస్తున్నాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు టీ డయగ్నాస్టిక్ ద్వారా 56 పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా వైద్య పరీక్షలు జరుపుతుందన్నారు. అదే విధంగా వివిధ రోగాలతో బాధపడుతున్న రోగులకు 80 రకాల మందులు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వెంకట్, ఎస్.పి.హెచ్ ఓలు డాక్టర్ రాజకుమారి, లక్ష్మి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విశాల్,బస్తీ అధ్యక్షులు కొంపల్లి దాస్,నాయకులు నర్సింగ్, అనీల్, శివా,రవి, సుధాకర్, మార్కెట్ మాజీ డైరెక్టర్ మహంకాలి షర్వీన్, మాదిగ సేన రాష్ట్ర అధ్యక్షుడు కొంపల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపొందిన విజేతలకు బహుమతులు, ప్రశంసపత్రాలు

మధురానగర్ ఇండోర్ స్టేడియం వార్షికోత్సవ వేడుకల్లో విద్యార్థులకు జ్ఞాపికలను అందజేస్తున్న సినీ హీరో విశ్వకార్తికేయ

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : వెంగళ రావ్ నగర్‌లోని మదురా నగర్ సంక్షేమ సమితి సామాజిక భవనం శ్రీసాగి రామకృష్ణమరాజు హాల్, దండు చిన్నసత్యనారాయణ ఇండోర్ స్టేడియం లో, జిమ్ 24వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కోడె సాంబశివరాజు అద్యక్షత వహించగా ప్రముఖ సిని నటి దివ్యవాణి, సినిహీరో విశ్వకార్తికేయలు పాల్గొన్నారు. ఈవార్షికోత్సవ సందర్భంగా కాలనీలోని విద్యార్థిని విద్యార్థులకు పలు ఆటల పోటీలను నిర్వహించారు. అందులో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రశంసపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో సమైక్యంగా అబివృద్ధి పథంలో ఆదర్శంగా నిలిచిన మధురానగర్ కాలనీలో జరిగిన ఈవేడుకల్లో తాను పాల్గొని బహుమతులను ప్రధానం చేయడం ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా కాలనీలోని సీనియర్ సిటిజన్స్‌కూడా క్యారమ్స్, టిటి, స్పీడ్ వాక్ వంటి పోటీలను నిర్వహించడం జరిగింది. దాదాపు 130మంది విజేతలకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు కోడెసాంబశివరావు, దామోదరరావు, అజయ్‌కుమార్, కార్యదర్శి కళ్యాన్ చక్రవర్తి, గోపాల్‌రెడ్డి, డాక్టర్ శ్రీలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు వృత్తి జీవితంతో పాటు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి

వైస్ చాన్స్‌లర్ ప్రొ. రవీందర్ యాదవ్

మాట్లాడుతున్న ఒయూ వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్,చిత్రంలో రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణ

తార్నాక, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: ఉద్యోగులు వృత్తి జీవితంతో పాటు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఒ.యూ వైస్ చాన్స్‌లర్ ప్రొ. రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. వృత్తి జీవిత లక్ష్యాలను వేగవంతం చేయటంలో చక్కని ఆరోగ్య అలవాట్లు అనే అంశంపై ఒ.యూ సెనేట్ హాల్లో ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన సదస్సుకు వైస్ చాన్స్‌లర్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ మనం ఆరోగ్యంగా ఉంటేనే ఏదైన చేయగలం అన్నారు. అందుకు ఆరోగ్యం కోసం వ్యాయమం, ఆహారపు అలవాట్లు, సంతోషమైన జీవితంతో జీవనం కొనసాగించాలని సూచించారు. అమెరికా హుస్టన్ నగరంలోని ఎమర్జెన్సీ మెడిసిన్ మెడికల్ డైరెక్టర్ డా.రాధేశ్యాం మిర్యాల మాట్లాడుతూ జీవనం శైలిలో వస్తున్న మార్పులే అన్ని జబ్బులకు కారణమన్నారు. ఆరోగ్య జీవనానికి ప్రతి ఒక్కరు ఒకే విధమైన పారామీటర్స్ ఉండవచ్చన్నారు. జీవితాన్ని ఆనందమయం చేసుకోవడం వల్లే వ్యాధులకు దూరంగా ఉండోచ్చన్నారు. సాటి వ్యక్తులను ప్రేమించడం వల్లనే వ్యాదులకు దూరంగా ఉండోచ్చన్నారు. యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొ.మల్లేశం, ప్రొ. శశికాంత్ కులకర్ణి, డా. చలమల వెంకటేశ్వర్లు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ. లక్ష్మినారాయణ,రామ్‌దాస్ మంతెన, ప్రొ.మంగు నాయక్, ప్రొ.శిరీష, ఉద్యోగ సంఘాల నాయకులు జ్ఞానేశ్వర్, భోధన, భోదనేత ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

ధర్నాలో మాట్లాడుతున్న ఎస్.బాల్‌రాజ్

సైఫా బాద్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటిలు, కార్పొరేషన్లు, పుర పాలక సంఘాలలో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 24 వేలు చెల్లించాలని ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి యూసఫ్, ఎస్.బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ఏరియర్స్ చెల్లించని మున్సిపాలిటిలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్ ఎదుట జరిగిన కార్మికుల భారీ ధర్నాలో వారు ప్రసంగించారు. కార్మికులకు ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, కాంట్రాక్ , ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి వారిని పర్మినెంట్ చేయాలని కోరారు. ఎఐటియుసి సినీయర్ నాయకుడు వి.ఎస్.బోస్ మాట్లాడుతూ కార్మికులకు ఇఎస్ఐ, పిఎఫ్ చెల్లింపులు సక్రమంగా అమలు చేయాలని, ఇఎస్ఐ గుర్తింపు కార్డులు పంపిణి చేయాలని డిమాండ్ చేశారు. ఎఐటియుసి డిప్యూటి ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహా మాట్లాడుతూ ఉద్యోగ, కార్మికులకు 12వ పిఆర్ఎసిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఎఐటియుసి నేతలు పి.ప్రేమ్‌పావని, యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యేసురత్నం, మందా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు అన్నమాచార్య సంగీత, నృత్య కళాశాల వార్షికోత్సవం

మెహిదీపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో గుడిమల్కాపూర్ సత్యనారాయణ కాలనీలో నడుపబడుచున్న అన్నమాచార్య ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల వార్షికోత్సవం, సద్గురు త్యాగరాజ స్వామి వారి 176వ సంగీత ఆరాధనోత్సవ వేడుకలు ఈనెల 4న గుడిమల్కాపూర్‌లోని సాయిబాబా మందిరంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ యస్.వి. రమణమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మామిడి హరికృష్ణ, గౌరవ అతిథిగా యం. రామ్‌రాజ్, ఆత్మీయ అతిథిగా శివకుమార్‌లు హాజరైతున్నట్లు, వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఉదయం పూజా కార్యక్రమం, సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి వారి పంచరత్న కీర్తనల గోష్ఠిగానంతో పాటు సాయంత్రం 200 మంది కళాశాల విద్యార్థినీ, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. అనంతరం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వార్షిక పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థినీ, విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ చేస్తామన్నారు.

కంటి వెలుగు డాక్టర్ల బృందానికి అభినందన

డాక్టర్ల బృందంతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి. చిత్రంలో పద్మజ, ఎం.మనోజ్‌రెడ్డి తదితరులు

సైఫాబాద్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: పది రోజులపాటు సచివాలయంలో 'కంటి వెలుగు' ప్రత్యేక శిభిరాన్ని విజయవంతంగా నిర్వహించిన డాక్టర్లు, సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అభినందించారు. ఈ శిభిరంలో మొత్తం 1240 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగింది. హైదరాబాద్ డిప్యూటి డిఎంహెచ్‌వో డాక్టర్ పద్మజ ఆధ్వర్యంలో 18 మందితోగల వైద్య బృందం గత నెల 23వ తేదీ నుంచి ఈ శిభిరాన్ని నిర్వహించింది. సచివాలయంలో 1240 మంది అధికారులు, ఉద్యోగులకుక నేత్రాల పరీక్షలు నిర్వహించడం జరిగిందని పద్మజ తెలిపారు. వీరిలో 550 మందికి రీడింగ్ గ్లాస్‌లు, 404 మందికి కండ్లద్దాల కోసం రిఫర్‌చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు దీప్తిప్రియాంక, ఎం.మనోజ్‌రెడ్డి, మాధురి, సందీప్, దాసీరెడ్డి, ఆలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తను పరామర్శించిన మంత్రి

కిమ్స్‌లో చికిత్స పొందుతున్న బిఆర్ఎస్ నాయకుడు సిరాజ్ ను పరామర్శిస్తున్న మంత్రి తలసాని

బేగంపేట ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : సనత్ నగర్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకులు సిరాజ్‌ను మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ శుక్రవారం కిమ్స్ ఆస్పత్రిలో పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితిని మంత్రి అడిగి తెల్సుకున్నారు.గత కొన్ని రోజుల క్రితం అస్వస్థతకు గురైన సిరాజ్ కిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు.ఈ సందర్భంగా మంత్రి తలసాని సిరాజ్ కు మెరుగైన వైద్యం అందించాలంటూ వైద్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మంత్రి వెంట కిమ్స్ హాస్పిటల్ చైర్మన్ భాస్కరరావు తదితరులు ఉన్నారు.

ట్రాఫిక్ డిసిపిని కలిసిన వ్యాపారులు

ట్రాఫిక్ వన్ డిసిపి బి.కె.రాహుల్ హెగ్డేను కలిసిన వ్యాపారులు

చార్మినార్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : ట్రాఫిక్ వన్ డిసిపిగా నియమితులైన బి.కె రాహుల్ హెగ్డేను పాతబస్తీకి చెందిన వ్యాపారి సంజయ్ అగర్వాల్‌తో పాటు పలువురు కలిశారు. నూత న ట్రాఫిక్ డిసిపి వన్ బి.కె.రాహుల్ హెగ్డేను వారు శాలువ కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో వ్యాపారి సంజయ్ అగర్వాల్,దిలీప్,మహేందర్‌రావు,అశిష్ పండిత్ సిక్‌వాల్ బాబు భాయితో పాటు పలువురు పాల్గొన్నారు.

కరీంనగర్ జిల్లాను రెండవ రాజధానిగా చేయాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కరీంనగర్ జిల్లాను రెండవ రాజధానిగా చేయాలని మన తెలంగాణ రాష్ట్ర సమైక్య పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు టైగర్ అశోక్‌నేత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాగ్‌లింగంపల్లిలోని ఎంటిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టైగర్ అశోక్‌నేత మాట్లాడుతూ ప్రజాపరిపాలన సౌలభ్యం కోసం ఉత్తర తెలంగాణ అభివృద్ధి చెందడానికి కరీంనగర్ జిల్లాను రాజధానిగా చేయాలన్నారు.

టిఆర్ఎస్‌ను బొందపెట్టేది బిజెపి మాత్రమే : బిక్షపతి యాదవ్

పార్టీ జెండా ఆవిష్కరించిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

పార్టీ ఆఫీస్‌ను ప్రారంభిస్తున్న బిజెపి శ్రేణులు

మూసాపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బిజెపి పార్టీ కార్యాలయాన్ని నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి మారబోయిన రవికుమార్, మాజీ ఎమ్మెల్యే బిక్షపతియాదవ్ ఇతర బిజెపి ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యలయ ప్రారంభోత్సవంలో చేవెళ్ళ మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ గతంలో నేను శాసనసభ్యునిగా ఉన్నప్పుడు ఎక్కడ అవినీతి లేకుండా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసామని అన్నారు. ప్రస్తుతం టిఆర్ఎస్ నాయకులు చెరువుల కబ్జా దగ్గర నుంచి మొదలుకుని ఎక్కడ ప్రభుత్వ భూములు ఉన్న దోచుకోవడం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా కబ్జాలమయమై హైదరాబాద్‌లో చుట్టూ ఉన్న విలువైన ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించుకొని డబ్బులు దోచుకొని ఎన్నికల్లో ఖర్చుచేస్తున్నారని ఆరోపించారు.

దేశాన్ని దోచుకోవడానికి బిఆర్ఎస్ పార్టీ : కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

అవకాశం వస్తే దేశాన్ని దోచుకోవడానికి బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసారని, ఇక్కడ ప్రజలు తన్ని తరిమేస్తారన్న భయంతోనే బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసుకుని దేశాన్ని మారుస్తానని సీఎం కెసిఆర్ దేశంలో తిరుగుతున్నట్లు మాజీ చేవెళ్ళ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. టిఆర్ఎస్ పార్టీలో కెసిఆర్ చెప్పే నీతులన్నీ నిజమనుకుని గతంలో టిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలియజేశారు. ఎప్పుడైతే వాళ్ళు రాష్ట్రాన్ని అబద్దపు మాటలు చెప్పి దోచుకుంటున్నారని తెలిసిందో అప్పటి నుండి తిరుగుబాటు మొదలు పెట్టి పార్టీ నుంచి బయటకు వచ్చి బిజెపిలో చేరినట్లు తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో శేరిలింగంపల్లిలో దాదాపు లక్ష ఓట్ల మెజార్టీతో బిజెపి గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు హరీష్‌రెడ్డి, ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ కంటెస్టెడ్ అభ్యర్థి ఎస్ఎస్‌డి స్కూల్ యజమాని సురభి రవీందర్, బిజెపి నాయకులు నరసింహాచారి, నర్సింగ్‌యాదవ్, కుమార్‌యాదవ్, కమాలకర్‌రెడ్డి, మహిళా నాయకురాళ్ళు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ జిహెచ్ఎంసీలో విలీనం జరిగితేనే అభివృద్ధి

ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి పద్మనాభరెడ్డిని కలిసిన కంటోన్మెంట్ వికాస్ మంచ్ అధ్యక్ష,కార్యదర్శులు గడ్డం ఏబేలు, సంకి రవీందర్ తదితరులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: కంటోన్మెంట్ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే జిహెచ్ఎంసీలో విలీనం అయితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలంగాణ మాజీ ప్రధాన కార్యదర్శి ఫోరమ్‌ఫర్‌గుడ్ గవర్నెన్స్ పద్మనాభరెడ్డి తెలిపారు. శుక్రవారం కంటోన్మెంట్ వికాస్ మంచ్ అధ్యక్షులు గడ్డం ఏబేలు, ప్రధాన కార్యదర్శి సంకిరవిందర్‌ల ప్రతినిధి బృందం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. కంటోన్మెంట్ సివిల్ ప్రాంతాల విలీనంపై కంటోన్మెంట్ బోర్డు జిహెచ్ఎంసీలో విలీన పరిణామాలపై చర్చించారు.వికాస్ మంచ్ చేపట్టిన పోరాట ఫలితంతోనే కంటోన్మెంట్ బోర్డును జిహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు ప్రభుగుప్త, మహ్మద్‌పసీ, అంబాల శ్రీనివాస్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురు హర్రాయ్ సాహెబ్‌జీ మహారాజ్ జన్మదినం

కార్యక్రమంలో పాల్గొన్న పలువురు సిక్కు ప్రముఖులు

చార్మినార్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ సిక్‌చావనీలో శు క్రవారం శ్రీ గురు హర్రాయ్ జాహెబ్ జీ మహరాజ్ 393 జన్మదినం సందర్భంగా సిక్ చావనీ బారంబర్ గురుద్వారాలో రంజిత్ సింగ్ జీయత్రి నివాస్ 20 గదుల నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిక్కుల గురువులైన కాశ్మీర్ సింగ్‌జీ,హరిపాల్ సింగ్ బీదర్,అర్పాల్ సింగ్‌లు విచ్చేశారు.అనంతరం హుడాకాలనీలోని షహీద్ బాబా అల్పర్ సింగ్ జీ అస్తన్ హాల్‌కు భూమి పూజ జరిగింది.4,5 తేదీలలో సిక్ చావనీలో ప్రత్యేక కార్యక్రమాలు జరగనున్నాయి.ఈ కార్యక్రమంలో సుఖ్‌దేవ్ సింగ్,గురు చరణ్ సింగ్,రవీందర్ సింగ్,సుజిత్ సింగ్ సంతోష్ సింగ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

సౌత్ జోన్ ట్రాఫిక్ ఎసిపిగా కె.శ్రీనివాస్‌రావు

శ్రీనివాస్‌రెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరించిన కె.శ్రీనివాస్‌రావు

చార్మినార్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : సౌత్ జోన్ ట్రాఫిక్ ఎసిపిగా కె.శ్రీనివాస్ రావు బాధ్యతలు స్వీకరిం చారు. ఇప్పటి వరకు సౌత్ జోన్ ట్రాఫిక్ ఎసిపిగా బాధ్యతలు నిర్వహించిన శ్రీనివాస్‌రెడ్డి ప్రధాన కార్యాలయానికి బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా సౌత్ జోన్ ట్రాఫిక్ ఎసిపిగా నియమితులైన శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ప్రజల సహకారంతో పాతబస్తీలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించటానికి అన్ని విధాల కృషి చేస్తానని తెలిపారు. సౌత్‌జోన్ ట్రాఫిక్ ఎసిపిగా నియమితులైన శ్రీనివాస్‌రావు నల్గొండ డిటిసి నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. కాగా ఎసిపి శ్రీనివాస్‌రావు గతంలో చార్మినార్ ట్రాఫిక్ సిఐగా,ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేశారు.

కాసాని జ్ఞానేశ్వర్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీలు



కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తల్లి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీలు శంభీపూర్‌రాజు, మహేందర్‌రెడ్డి

నిజాంపేట్,ఫిబ్రవరి3 ప్రభాతవార్త: తెలంగాణ టీడీపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ తల్లి ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందిన సంఘటన నియోజక వర్గ ప్రజలకు విధితమే. శుక్రవారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్సీ పి. మహేందర్‌రెడ్డి కాసాని జ్ఞానేశ్వర్‌ను తన నివాసానికి వెళ్ళి పరామర్శించి ధైర్యం చెప్పారు. జ్ఞానేశ్వర్‌ను పరామర్శించిన వారిలో డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, కొంపల్లి చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, కార్పొరేటర్లు ఆగం పాండు ముదిరాజ్, విజలక్ష్మీ, చిట్ల దివాకర్, మేకల వెంకటేష్, గాజుల సుజాత, కాసాని సుధాకర్ ముదిరాజ్, బాలాజీ నాయక్, బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ సలీం, రంగరాయ ప్రసాద్, చంద్రగిరి సతీష్, భౌరంపేట్ కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రగతి స్కూల్ కరస్పాండెంట్ దయాకర్‌రెడ్డి ఉన్నారు.

రోడ్లపై ఆడుకోవద్దు.. కదిలే బస్సులో నుంచి దూకవద్దు

పాఠశాల చిన్నారులకు ట్రాఫిక్ ఎస్సై అవగాహన

బేగంపేట ట్రాఫిక్ ట్రయినింగ్ ఇనిసిట్యూట్ వద్ద చిన్నారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్సై జ్యోతి

బేగంపేట ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : చిన్నారులు పాఠశాలలకు వచ్చే బస్సులు కదులు తున్న సమయంలో వాటి నుంచి కిందికి దూకవద్దని,రోడ్లపై ఆడుకోవద్దని, తప్పని సరి సంకేతాలు, సమాచార సంకేతాలను గమనించాలంటూ బేగంపేట ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ సి.హెచ్.జ్యోతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. శుక్రవారం బేగంపేట ట్రాఫిక్ ట్రయినింగ్ ఇనిస్ట్యూట్ లో ఏసీపీ జి.శంకర్‌రాజు ఆదేశాలమేరకు ఎస్సై జ్యోతి, సిబ్బంది రాజేష్,సుమన్‌కుమార్,చక్రధర్,సేఫ్టీ ట్రైనర్ శ్రావణిలతో కల్సి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్స్ పై అవగాహన కల్పించారు.జీబ్రా క్రాసింగ్‌ల వద్ద రోడ్డు దాటాలని వారికి సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేసారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి కి చెందిన గీతాంజలి పాఠశాలలకు చెందిన 150మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి సహకరిస్తా : శ్రీగణేష్

5వ వార్డు సంజీవయ్య నగర్‌లో రామాలయాన్ని సందర్శించిన శ్రీగణేష్

అడ్డగుట్ట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 5వ వార్డు సంజీవయ్య నగర్‌లో నూతనంగా నిర్మించనున్న శ్రీ రామాలయం నిర్మాణానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తా నని కంటోన్మెంట్‌కు చెందిన ప్రముఖ నేత ఎస్.శ్రీగణేష్ తెలి పారు. శుక్రవారం వెస్ట్ మారేడ్‌పల్లి, సంజీవయ్య నగర్ వీకర్ సెక్షన్‌లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బస్తీలో నూతనంగా నిర్మించబోతున్న రామాల య గుడి స్థలాన్ని ఆయన పర్యవేక్షించారు. ఆలయ నిర్మాణానికి కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు భాస్కర్ రెడ్డి, సంతోష్, నర్సింగ్, కోటేశ్వర్ రావ్, శ్రీనివాస్, ప్రమోద్, రాజు, సంపత్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు, ప్రజా ప్రతినిధులంతా పోలీసు శాఖకు సహకరించాలి

నార్సింగి నూతన ఏసీపీ రమ

బడ్జెట్ నిధుల కేటాయింపులో మొండి చెయ్యి

సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహా, ఆనందం

సైఫాబాద్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: ఎంతో గొప్పగా సమ్మిళిత అభివృద్ధిఅని అర్భాటంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కొన్ని ప్రజా-కేంద్రీకృత సమస్యలను పరిష్కరించకపోగా ఎస్సీ, ఎస్టీల నిరాశను మిగిల్చిందని దళిత్ బహుజన్ శ్రామిక యూనియన్ ఆరోపించింది. మొత్తం బడ్జెట్‌లో జాదేవు కమీషన్ గైడ్‌లైన్స్ ప్రకారం ఎస్సీలకు 2,03,991 కోట్లు కేటాయించవలసి ఉండగా 1,59, 126.22 కోట్లు, ఎస్టీలకు 115672 కోట్లు కేటాయించాల్సి ఉండగా అతి తక్కువగా కేటాయించి ప్రభుత్వం చేతులు దులుపుకుందని యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి సి.ఆనందం, జి.నర్సింహా విమర్శించారు. శుక్రవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దళిత ఆదివాసీలలో ఆర్థిక అసమానతల పరిస్థితిని సరిదిద్దడానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, కేటాయించిన నిధులను దళిత, ఆదివాసీ వర్గాల అభ్యున్నతికి పారదర్శకంగా, జవాబుదారిగా వినియోగించేలా చూడాలన్నారు. ఈ నెల 6వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీలకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్‌లపై తమ యూనియన్ లోతుగా చర్చించి భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందిస్తుందని నర్సింహా చెప్పారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు శివలింగం, బి.నర్సింహులు, డి.శ్రీనివాస్, జె.రమేష్, జి.జ్యోతి, వై.మధుబాబు, ఎ.చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై 12వ రోజు పాదయాత్ర

జండాను ఆవిష్కరించిన యోగానంద్

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి పరిధిలోని ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో సా ్థనిక సమస్యల పరిష్కారం కోసం శేరిలింగంపల్లి బిజెపి ఇంచార్జీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే గజ్జల యోగానంద్ 12వ రోజు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి నగర్ కాలనీలో జండా ఆవిష్కణ చేసి, అనంతరం ఆల్విన్‌కాలనీ ఫస్ట్ ఫేస్, ఈస్ట్ సాయి కాలనీలో ప్రజా సమస్యలు తెలుసుకొనుటకు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తులసినగర్‌లో డ్రైనేజి వ్యవస్థ సరిగ్గాలేక రోడ్లమీదకి నీరు ప్రవహిస్తున్న పరిస్థితిని చూసి ఆందోళన వ్యక్తం చేశారు. అదే కాలనీ కనకదుర్గమ్మ ఆలయం ముందర డ్రైనేజి వ్యవస్థ సరిగ్గాలేకపోవడం వలన గుడి ముందర మొత్తం మురికి నీరు నిలువ ఉంటుందని గుడవికి వచ్చే భక్తులు దుర్వాసన తట్టుకోలేకపోతున్నారని స్థానికులు వాపోతున్నారని యోగానంద్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే ఈ పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. త్వరలోనే ఈ సమస్యలకు పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిత్‌వర్మ, రవీందర్, శ్రవంతి, రామరాజు, రఘు, రామకృష్ణ పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధుడు మృతి

బేగంపేట ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ఘటనలో తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఈ నెల 2వ తేదీన బ్లూకోల్ట్స్ 5లో కానిస్టేబుల్ బి.వెంకట కిషోర్, హోంగార్డు శ్రీనివాసులతో కలిసి విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ సమయంలో డయల్ 100కు ఓ కాల్ వచ్చిందన్నారు. తివోలి గార్డెన్ వద్ద యాక్సిడెంట్ అయిందని కాల్ వచ్చిందన్నారు. వెంటనే అక్కడకు చేరుకుని పరిశీలించగా అక్కడ 70 సంవత్సరాల వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిన ఘటనలో తీవ్రంగా గాయపడి ఉన్నాడన్నారు. వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించామన్నారు. చికిత్స పొందుతూ అతను మృతి చెందినట్లు సెక్టార్ ఎస్సై ఆర్.జయచందర్ తెలియజేసారు. అతని ఆచూకి కోసం సమీపంలో విచారించినా ఎలాంటి సమాచారం రాలేదన్నారు. మృతుడు ఎత్తు 5.1అడుగులు ఉంటాడని, కాంప్లెక్సన్ మీడియం, ఎర్రచొక్కా, తెల్లపంచా కట్టుకుని ఉన్నాడన్నారు. మృతుని గుర్తించిన వారు బేగంపేట పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్సై తెలియజేసారు.

కీసరగుట్ట బ్రహ్మోత్సవాలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

రాచకొండ పోలీస్ కమిషనర్ డి.ఎస్ చౌహాన్

కీసరగుట్ట బ్రహ్మోత్సవాల సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై చర్చిస్తున్న రాచకొండ పోలీస్ కమిషనర్ డి.ఎస్ చౌహాన్

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: కీసరగుట్టలో బ్రహ్మోత్సవాలను కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య నిర్వహిస్తామని రాచకొండ పోలస్ కమీషనర్ డి.ఎస్ చౌహాన్ పేర్కొన్నారు. శుక్రవారం కీసరగుట్టలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేస్తున్న బందోబస్తును ఆయన సంబంధిత అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సమయంలో కీసరగుట్టకు లక్షల సంఖ్యలో భక్తులు రావడం జరుగుతుందన్నారు. స్వామివారి సన్నిధికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. సాధారణ భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మహిళా భక్తులు, పిల్లలు, వృద్ధుల కోసం ప్రత్యే క జాగ్రత్తలు చేపడుతున్నామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజల సౌకర్యార్థం డాక్టర్ల బృందంతో పాటు అంబులెన్స్‌లను కూడా అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. భారీ సంఖ్యలో వచ్చే వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్, షీ టీమ్స్ బృందాలు ప్రత్యేంగా తిరగడం జరుగుతుందన్నారు. ఆకతాయిలకు చెక్ పెట్టేవిధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ప్రశాంతమైన దర్శనం చేసుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసిపి జానకి, ఏసిపి వెంకట్‌రెడ్డి, ఇన్స్‌పెక్టర్లు, ఎస్సైలు పాల్గొన్నారు.

త్వరలో గోల్నాక డివిజన్‌లో మంత్రుల బృందం పర్యటన

పనులను పర్యవేక్షిస్తున్న బిఆర్ఎస్ నేత దూసరి శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: గోల్నాక డివిజన్ పరిధిలోని తులసీరామ్‌నగర్ బఫర్‌జోన్‌లో పేర్కొనిపోయిన చెత్తాచెదారాన్ని స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ రాష్ట్ర నేత దూసరి శ్రీనివాస్‌గౌడ్ జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి శుక్రవారం తొలగించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ మూసీ పరివాహక ప్రాంతంలో కొంత మంది కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న వారిపై ఉక్కుపాదం మోపి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా ఆక్రమణలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇదే విషయాన్ని మంత్రులు కెటిఆర్, హరీష్‌రావు దృష్టికి తీసుకురావడం జరిగిందని, మూసీ పరీవాహక ప్రాంతంగా సుందీకరణ చేసి ఫంక్షన్‌హాల్, వాకింగ్ ట్రాక్ కోసం ప్రతిపాదనలను కూడా సిద్ధం చేయడం జరిగిందన్నారు. త్వరలోనే గోల్నాక డివిజన్‌లో మంత్రుల బృందం పర్యటన ఉంటుందని వివరించారు.

అగ్నిప్రమాదాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది

వివరాలు తెలుసుకుంటున్న యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అనీల్‌కుమార్‌యాదవ్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: విఎస్టీ వద్ద జరిగిన అగ్నిప్రమాద విషయాన్ని తెలుసుకున్న యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.అనీల్‌కుమార్‌యాదవ్ శుక్రవారం సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తరచుగా జరుగుతున్న అగ్నిప్రమాదాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం మూలంగానే జరుగుతున్నాయని ఆయన విమర్శించారు. ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పి.కవిత, కాంగ్రెస్ పార్టీ నేతలు మురళీమోజెస్, ముషీరాబాద్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సంగపాక వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డు అదృశ్యం

నేరేడ్‌మెట్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: ఓ హోంగార్డు అదృశ్యమైన సంఘటన నేరేడ్‌మెట్ పోలిస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్స్‌పెక్టర్ నరసింహ్మ స్వామి తెలిపిన వివరాల ప్రకారం నేరేడ్‌మెట్ వినోభనగర్‌కు చెందిన గొర్ల యాదగిరి కుమారుడు గోవర్ధన్ (30) బొల్లారం పోలిస్టేషన్‌లో హోంగార్డుకు విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 2వ తేదీనా తనకు కొంత పని ఉందని చెప్పి ఇంటినుండి వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవండతో ఆందోళన చెందిన భార్య గోవర్ధన్‌కు ఫోన్‌చేయగా స్విచ్ఛాఫ్ రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు పర్చాలి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిఎన్‌టియూసి రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు అదిల్‌షరీఫ్

బేగంబజార్, ఫిబ్రవరి 3ప్రభాతవార్త: కంట్రి బ్యూటరీ పెన్షన్ స్కీమ్ స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని అమలు పర్చాలని, జిహెచ్ఎంసి కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఐఎన్‌టియూసి రాష్ట్ర కార్యదర్శి అదిల్ షరీఫ్ కోరారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఎం.ఎస్.ఎం.యూ. ఐఎన్‌టియూసి నాయకులతో కలిసి మాట్లాడుతూ జిహెచ్ఎంసి ఉద్యోగులకు, నగర శివారు ప్రాంతాలలో నివాసాలను కట్టుకునేందుకు గాను స్థలాలను అందచేయాలన్నారు. అదే విధంగా ఉద్యోగులకు హెల్త్ కార్డులను జారీ చేయాలన్నారు. ఈసమావేశంలో ఐఎన్‌టియూసి నాయకులు ఆర్‌డి చంద్రశేఖర్, జనక్ ప్రసాద్, నాగన్నగౌడ్, బాస్కర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, విజయ్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కెజిఐ గ్లాస్ ఫ్యాక్టరీ యూనియన్ ఎన్నికలు సకాలంలో జరుపాలి

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : మోతీనగర్ ప్రాంతంలోని బబ్బుగూడ కెజిఐ గ్లాస్ ఫ్యాక్టరి యూనియన్ ఎన్నికలను సకాలంలో జరుపాలని ఫ్యాక్టరీలోని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. జనవరి 9 2021లో ఎన్నికలు నిర్వహించడం జరిగిందని ప్రస్తుతం రెండుసంవత్సరాల కాలపరిమితి పూర్తిఅయినప్పటికి ప్రస్తుత అధ్యక్షులు పదవికి రిజైన్ చేసి ఎన్నికల నోటిఫికేషన్ జారిచేయాల్సి ఉండగా ఇప్పటివరకు జారీ చేయక పోవడంతో కార్మికులు అసమతి వ్యక్తం చేస్తున్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యం లేబర్ కమీషనర్ వెంటనే స్పందించి ఫ్యాక్టరీలో ఎనన్నికలు జరిగేలా చూడాలని కార్మికులు కోరుతున్నారు. ఎప్పటికపుడు కార్మికుల సమస్యలను పరిష్కరించుకునే దిశగా యూనియన్ ముందుకు వెళ్ళాలని అయితే కాలపరిమితి పూర్తిఅయినప్పటికి కాలయాపన చేస్తూ కార్మికుల సమస్యల పరిష్కారానికి భంగం కలిగే విధంగా ఉన్నందున వెంటనే యూనియన్ ఎనన్నికలు జరిపించాలని డిఆమండ్ చేస్తున్నారు.

వైభవంగా ధ్వజస్థంభ ప్రతిష్టామహోత్సవం

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : బోరబండ వినాయకరావునగర్ బస్తీలో వీరాంజనేయ స్వామి విగ్రహప్రతిష్ట ధ్వజస్థంభ ప్రతిష్టామహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు ఈ వేడుకలు జరుగనున్నాయి. ఇందుకుగాను ఆలయంలో ఇప్పటికే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను పూర్తిచేశారు. శుక్రవారం ఉదయమే పుణ్యాహవచనం, రక్షాబందనం, అంకురార్పణం, అగ్ని ప్రతిష్ట, యగ్నశాలలో పూజలు, మంగళశాసనం, అదేవిధంగా సాయంత్రం శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, నిత్య హోమం, చతుస్థానఅర్చనలు, పంచామృత అభిషేకం, క్షీరాదివాసం, నిత్యాపూర్ణాహ్వాతి, మంగళశాసనం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 5వతేది ఆదివారం వరకు పూజలు ఉంటాయని ఆరోజు శ్రీఅభయాంజనేయ స్వామి వారి విగ్రహప్రతిష్టాపన, ధ్వజ స్థంభ ప్రతిస్టాపనతో పాటు సాయంత్రం శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జి లక్ష్మణ్‌గౌడ్, కార్యనిర్వాహన అధికారి జిఎకె కృష్ణ, ధర్మకర్త మండలి కృష్ణమోహన్, రమేష్ యాదవ్, జంగయ్య, రాములు ముదిరాజ్, దశమంతరెడ్డి, ధనలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

నాచారం డివిజన్ మహిళా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం నియామకం

నూతన కమిటీ సభ్యులతో ప్రకాష్‌రెడ్డి

నాచారం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: ఉప్పల్ నియోజకవర్గం ఏ... బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద ముల పరమేశ్వర్‌రెడ్డి, ఏ.బ్లాక్ మహిళా అధ్యక్షురాలు అమరేశ్వరి ఆదేశాల మేరకు నాచారం డివిజన్ అధ్యక్షుడు ప్రకాష్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఉమా సమక్షంలో నియామకం జరిగినట్లు ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. డివిజన్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎ.స్వర్ణ, సంయుక్త కార్యదర్శులుగా సుష్మిత, పూర్ణిమ, సెక్రటరీగా ఎ.విజయ, ఇ.పద్మ తదితరులును నియమించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని వాకర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రాంతీయ కౌన్సిల్ ఎస్.మురళీకృష్ణ అన్నారు. మాతా వాకర్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 301లో మరో 10 క్లబ్స్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చక్రపాణి ఆధ్వర్యంలో జరిగింది. నాగభూషణం, రీజియన్ కౌన్సిల్ మురళీకృష్ణ, శ్రీనివాస్‌చారి, లింగాప్రకాశ్, కృష్ణవేణి, మన్నె దామోదర్‌రెడ్డి, సంతోష్‌గౌడ్ పాల్గొన్నారు.

5న సారస్వత పరిషత్తులో తెలంగాణ బాలసాహిత్య సమ్మేళనం

నాంపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : మొట్టమొదటి తెలంగాణ బాలసాహిత్య సమ్మేళనాన్ని విభిన్నరీతిలో నిర్వహించేందుకు తెలంగాణ సారస్వత పరిషత్తు సన్నద్ధమైంది. బొగ్గులకుంట, తిలక్‌రోడ్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో ఈ నెల 5 ఆదివారం నిర్వహించనున్న ఈ సమ్మేళనంలో తెలంగాణలో ఇప్పటివరకు వచ్చిన బాలసాహిత్య రచనల గురించి సమీక్ష ఆనాటి మొదటి సదస్సు, బాలల కోసం చేసే రచనలు ముఖ్యంగా పద్యం, గేయం, కథ, వ్యాసం, ఇతర రచనల భాష, శైలి ఎలావుండాలి అనే దానిపై నిపుణుల ప్రసంగాలు రెండవ సదస్సులో, ప్రత్యేకం ప్రతిభావంతులైన బాలల సృజనాత్మక అనుభవాలు పంచుకోవడానికి మూడవ సదస్సును కేటాయించినట్లు సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య విలేకరులకు తెలిపారు. వివిధ ప్రాంతాలకు చెందిన బాల రచయితలు పాల్గొని తమ రచనానుభవాలు, పొందిన గుర్తింపు, గౌరవాలను గురించి మాట్లాడుతారని, తెలంగాణలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తూ విద్యార్థులకు కథ, కవిత, వ్యాసం మొదలైన ప్రక్రియల్లో రచనలు వెలువరించేందుకు ప్రత్యేక తోడ్పాటునందిస్తున్న 40మంది ఉపాధ్యాయులు నాలుగవ సదస్సులో తమ అనుభవాలు తెలియజేస్తారన్నారు. బాల సాహితీవేత్తలు, వక్తలు, ప్రతినిధులు 200మంది ఈ సమ్మేళనంలో పాల్గొంటున్నట్లు, పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన వహించే ఈ సమ్మేళన ప్రారంభోత్స వానికి పద్మభూషణ్ డా. కె.ఐ.వరప్రసాదరెడ్డి, సమాపనోత్స వానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారిలు ముఖ్యఅతిథులుగా పాల్గొంటారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు బాల సాహిత్యవేత్తలు, బాల సాహిత్య వికాసానికి విశేషంగా కృషి చేస్తున్న సంస్థల వారు పాల్గొంటారని డా. జె.చెన్నయ్య వివరించారు.

మెగా కప్ టోర్నమెంట్ నిర్వహణ

కరాటే పోస్టర్ విడుదల చేస్తున్న జి.జి.వై.ఎఫ్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్

బేగంబజార్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: రుద్రమ్మ దేవి షాటో, సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో 3వ కరాటే పోటీలతో పాటు ముఖ్యమంత్రి కెసిఆర్ మెగా కప్పు టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ పోటీలను ఎల్.బి ఇండోర్ స్టేడియంలో ఈనెల 5వ తేదిన తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖల మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్, ప్రముఖ సీనినటుడు డాక్టర్ సుమన్, గడ్డం గంగాధర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్‌లు ముఖ్యఅతిథులుగా విచ్చేయనున్నట్లు నిర్వాహకులు డాక్టర్ వి.రవి, ఎన్. లక్ష్మి సామ్రాజ్యంలు తెలిపారు. ఈసందర్భంగా కరాటే పోటీలను పోస్టర్‌ను గడ్డం శ్రీనివాస్ యాదవ్ ఆవిష్కరించారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : సలావుద్దీన్ లోధీ

చార్మినార్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చార్మినార్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి మహ్మద్ సలావుద్దీన్ లోధీ అన్నారు. పాతబస్తీ పురానీహవేళిలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలోనే రాష్ట్రం అన్ని రంగాలలోను ఎంతగానో పురోగతిని సాధించిందని తెలిపారు. త్వరలో ఘాన్సీ బజార్ డివిజన్ బిఆర్ఎస్ మహిళా కమిటిని ప్రకటించనున్నామని ఆయన తెలియజేశారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని ఆయన తెలిపారు.

సమస్యలు పరిష్కరించేందుకు కృషి

పురానాపూల్ అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్

పురానాపూల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: ప్రజా సమస్యలను పరిష్కరించేందుకుగాను తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు పురానాపూల్ డివిజన్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ తెలిపారు. డివిజన్ పరిధిలోని చిన్నబజార్, హుస్సేన్‌ఆలం తదితర బస్తీలల్లో వర్షం నీటి కాలువల అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌సభ్యులు అసదుద్దీన్ ఒవైసీ, శాసనసభ్యులు ముంతా జ్‌అహ్మద్ ఖాన్ సహకారంతో డివిజన్‌లో లక్షలాది రూపాయలతో రహదా రులు, డ్రైనేజీ, మురుగునీటి పైపులైన్ నిర్మాణ పనులను చేపట్టడం జరుగు తుందన్నారు. వృద్ధులకు, వితంతువులకు ఫించన్లు మంజూరు చేయించి అందచేసినట్లు తెలిపారు.

గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు భారత ప్రభుత్వ గుర్తింపు

నాంపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య బండి రామకృష్ణారెడ్డికి భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం ప్రకటించడం గిరిజనుల్లో ఆత్మస్థయిర్యాన్ని పెంచడమే కాకుండా వారి సంస్కృతి, సంప్రదాయాలను గుర్తించి నట్లు భావిస్తున్నానని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు అంటూ శుక్రవారం విశ్వవిద్యాల యంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో ఏర్పాటు చేసిన ఆయన అభినందన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రామకృష్ణారెడ్డికి ఈ పురస్కారం రావడమంటే యావత్ గిరిజనజాతికి వచ్చినట్లేనని అభిప్రాయపడ్డారు. అనంతరం రామకృ ష్ణారెడ్డి మాట్లాడుతూ దేశంలో గిరిజన భాష, జీవన విధానం ప్రత్యేకశైలిని సంతరించుకొందన్నారు.

NOTICE TO SHOW CAUSE WHY EXECUTION SHOULD NOT ISSUE
(Order 21 Rule 22 & 15 of the Code of civil Procedure)
IN THE COURT OF THE IV SENIOR CIVIL JUDGE (FTC): CITY CIVIL COURT : AT HYDERABAD
E.P. No. 193 of 2021
IN
O.S. No.1936 of 1997
BETWEEN
The Osmangunj Extension Cooperative Housing Society Limited, Rep. by its Secretary, Shri Goverdhandas Tapadiya
...Decree Holder/Plaintiff
AND
M/s. Navbharat Restaurant Rep by its Proprietrix
Smt. Jaswant Kaur
..Judgment Debtor/Defendant
To
M/s. Navbharat Restaurant, Rep by its Proprietrix Smt. Jaswant Kaur, W/o. Harbans Singh Occ: Business, R/o.16-10-144 Annapurna Nivas, Flat No.102 Malakpet, Hyderabad.
&
5-2-280 to 283, Ground Floor, New Osmangunj, Muneer Bagh Opp: to Gowliguda Telephone Exchange, Hyderbad.
WHEREAS the above named Decree Holder has filed the above EP for delivery of possession. The said EP is coming for your notice and appearance, you are hereby directed to appear before this court on 6/03/2023, at 10:30 hrs failing which the petition will be heard and determined set ex-parte.
By Order of the Court
COUNSEL FOR PETITIONER/PLAINTIFF
R.A. ACHUTHANAND, Advocate
B.Com (Hons) MBA. LL.B.
H.No.1-1-651/7/1, Gandhi Nagar, HYDERABAD - 500 080
Phone No.040-27613027, 27608260

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR ERRAGADDA AT HYDERABAD SOUTH
ABR.CF.No. 312 of 2022
Between:-
M/S Margadarsi Chit Fund Private Limited, Lakdikapul Branch, Rep By Its Foreman/Branch Manager.
..Petitioner/Disputant
And
Mr. V.Saibaba and Others
..Respondents/Opponents
To.
Opponent No.1: Mr. VALLURI SAIBABA S/O V VENKAT RAO. DOB: 11/01/1983, W/AS: TEAM LEADER, EMP.CODE: 3094, M/S FRANTIER BUSINESS SYSTEMS PRIVATE LIMITED, MAHESWARI MAYANK PLAZA, GREEN LANDS, BEGUMPET, HYDERABAD-500016.R/O F.NO.402, 4TH FLOOR, A-BLOCK, SRI SAI CORONA APTS, SUCHITRA, VENNELAGADDA, HYDERABAD-500054.
Opponent No.2: Mrs. NUTHALAPATHI VANI W/O V SAIBABA. DOB: 02/04/1988, W/AS: CLERK, EMP.CODE. 5787311. INDIAN BANK, KARAN CENTER, SD ROAD, SECUNDERABAD-500003. R/O F.NO. 402, 4TH FLOOR, A-BLOCK, SRI SAI CORONA APTS, SUCHITRA, VENNELAGADDA, HYDERABAD-500054.
Opponent No.3: MR. KALLURI SURAJ KUMAR S/O K SIDDI RAMULU. DOB: 01/04/1987, W/AS: TEAM LEADER-FINANCE, EMP.CODE: 1546, M/S NCI INFRA PRIVATE LIMITED. NANDI NAGAR, BANJARAHILLS. HYDERABAD-500034. R/O H.NO. 8-7-201/15, SAI TEJA RESIDENCY, SAMATHA NAGAR, BALANAGAR X ROADS, OLD BOWENPALLY, SECUNDERABAD-500011.
Opponent No.4: Mr. ANIKALAPALLI SHAIK RAFI S/O SK MOULALI, DOB: 04.07.1986. W/AS: PROCESS SPECIALIST, EMPCODE: 307273 M/S: COGIZANT TECHNOLOGY SOLUTION (I) PRIVATE LIMITED, DLF BUILDING, GACHIBOWLI. HYDERABAD- 500032. R/O H.NO.1-39/1, ROAD NO 8, SHANKER NAGAR, NEAR GHMC PARK, ASHOK NAGAR, R C PURAM. HYDERABAD-500032.
Opponent No.5: MR PEREPOGU JAYAKAR JOEL S/0 P CHARLES. DOB:10/06/1970, W/AS: SENIOR MANAGER. EMP. CODE: 2769, M/S: FRONTIER BUSINESS SYSTEMS PRIVATE LIMITED. MAHESWARI MAYANK PLAZA, GREENLANDS, BEGUMPET, HYDERAB/AD-500016. R/O F N0.409. AASHEERVAD APTS, NEAR BAPTIST CHURCH, RAM NAGAR HYDERABAD-500044.
Please take notice that the above Dispute is filed against you for recovery of Rs.2,04,580/- (Rupees Two Lakhs Four

దివ్యంగుల హక్కుల పరిరక్షణకు కృషి: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: దివ్యాంగుల హక్కుల పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సూచించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మన్‌వాసుదేవరెడ్డి, రెవెన్యూ, పోలీస్ అధికారులతో దివ్యాంగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వికలాంగుల సమస్యలు మానవత్వంతో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవలని కోరారు. ఎస్‌సి, ఎస్‌టీ, బిసి, మైనారిటీ శాఖల్లో అమలు అవుతున్న సంక్షేమ పథకాల్లో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. డబల్‌బెడ్‌రూమ్ పథకంలో 5శాతం అమలు చేయడమే కాకుండా మొదటి అంతస్థులోనే అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. వికలాంగులు వివాహం చేసుకుంటే ప్రోత్సాహక బహుమతి క్రింద రూ. 1.25లక్ష, కార్పొరేషన్ ద్వారా అనేక రకాల సహాయ ఉపకరణాలు ఉచితంగా 100శాతం సబ్సిడీతో అర్హులైన వికలాంగులకు అందిస్తామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బానోతు సుజాతనాయక్, రంగారెడ్డి జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజేశ్వర్‌రెడ్డి, కందుకూరు ఆర్డిఓ సూరజ్, తహసిల్దార్ జయశ్రీ, ఏసీపీలు పురుషోత్తం, శ్రీధర్‌రెడ్డి, వికలాంగుల సంఘాల ప్రతినిదులు గంగారం, నాగభూషణం, నాగరాజు, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

పేద మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ

కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికేట్లు అందజేస్తున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి తదితరులు

రామంతాపూర్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : మహిళలు ఆర్థికంగా రాణించేందుకు కుట్టు శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం రామంతాపూర్ రాంరెడ్డినగర్‌లో రైస్ సంస్థ ఆధ్వర్యంలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సౌజన్యంతో రాంరెడ్డినగర్‌లో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు అందజేస్తున్నామని, మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు తమ వంతు కృషి చేయాలని సూచించారు. పేదల కోసం స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధికార ప్రతినిధి వి.సోమశేఖర్ గౌడ్, కాలనీ అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, పి.వెంకన్న గౌడ్, గడ్డం సాయికిరణ్, లక్ష్మణ్, పూల కృష్ణ, వెంకట్, రైస్ ప్రతినిధులు అమరేందర్‌గౌడ్, నరేష్‌కుమార్‌రెడ్డి, మధు, బాలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి : ఛైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి

విద్యార్థులను అభినందిస్తున్న రాజేశ్వర్‌రెడ్డి

మలక్‌పేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : విద్యార్థులు అంకిత భావంతో లక్ష్య సాధనకు కృషి చేయాలని ప్రగతి డిగ్రీ కళాశాల ఛైర్మన్ ఆర్. రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేసారు. అదే విధంగా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మెమోంటోలను అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పి.రాంరెడ్డి, సీతారంరెడ్డి, చిన్నారెడ్డి, ప్రిన్సిపల్ జయచందర్ తదితరులు పాల్గొన్నారు.

యువత స్వచ్ఛంద కార్యక్రమాలు ఆదర్శం

పోస్టర్ ఆవిష్కరిస్తున్న పున్న గణేష్‌నేత, శివనేత

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : లైఫ్ సేవరస్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు శివనేత ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన నిర్వహిస్తున్న రక్తదాన శిబిరానికి సంబంధించిన పోస్టర్ను శుక్రవారం పద్మశాలి సంగం ఎల్బీనగర్ సర్కిల్ అధ్యక్షులు పున్న గణేష్‌నేత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గణేష్ నేత యువత స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టి ఇతరులకు ఆదర్శంగా నిలవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్, వెంకటేష్‌నేత పాల్గొన్నారు.

రాష్ట్ర డిటిసిపి జాయిట్ సెక్రటరీ, సీనియర్ అధికారి ధాత్రిక్ రమేష్ బాబును మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న తెలంగాణ ప్లానర్స్ శాశ్వత అధ్యక్షుడు, ఎస్.వి. ప్లానర్స్ అధినేత వెంకట్ (ప్రభాతవార్త, వనస్థలిపురం)

కీడలపై ఆసక్తి పెంచుకోవాలి : ఎమ్మెల్యే

పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి

మలక్‌పేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. దిల్‌సుక్‌నగర్ సాకేత జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన స్పోర్ట్స్‌మీట్‌ను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు మంచి దేహదారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. కళాశాల కరస్పాండెంట్ జూలకంటి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, క్రికెట్‌తోపాటు క్యారమ్స్, చెస్ తదితర పోటీలను నిర్వహిస్తున్నామని, చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి కలిగించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాంచంద్రారెడ్డి, రాజేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యూ అంబేద్కర్‌నగర్ బ్రిడ్జి పనులు పరిశీలించిన కార్పొరేటర్ శాంతిశేఖర్

బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతిశేఖర్

నాచారం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : నాచారం డివిజన్ పరిధిలోని న్యూ అంబేద్కర్‌నగర్‌లో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను శుక్రవారం కార్పొరేటర్, స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ శాంతి సాయిజన్ పర్యవేక్షించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. స్థానిక ప్రజలకు సౌకర్యంగా ఉండేందుకు బ్రిడ్జిని నిర్మిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ రూపా అసిస్టెంట్ ఇంజనీర్ లింగారావు, టీఆర్ఎస్ నాయకులు అంజి, కట్ట బుచ్చన్నగౌడ్, విఠల్‌యాదవ్, సాయిజన్ శేఖర్, రాములు, రమేష్ గౌడ్ తధితరులు పాల్గొన్నారు.

హబ్సిగూడలో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఉప్పల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : హబ్సిగూడ సబ్‌స్టేషన్ పరిధిలోని ఐబిసిటి, స్నేహపురి, సిసిఎంబి ఫీడర్ పరిధిలో శనివారం విద్యుత్ మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఎఇ రాంరెడ్డి తెలిపారు. స్నేహపురి పీడర్ పరిధిలో ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు, అదే విధంగా సిసిఎంబి పరిధిలో ఉదయం పది గంటల నుంచి మూడు గంటలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. హబ్సిగూడ స్నేహపురికాలనీ, ఐఎస్‌టి కాలనీ, భవానీనగర్, స్ట్రీట్‌నెం.1 నుంచి ఐదు వరకు, శ్రీనగర్ కాలనీ, నాచారం పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించాలని సూచించారు.

సిఎంఎ ఫౌండేషన్ ఫలితాలలో మాస్టర్ మైండ్స్ విద్యార్థి టాపర్

మలక్‌పేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసిఎంఎ) ప్రకటించిన సిఎంఎ ఫౌండేషన్ ఫలితాలలో హైదరాబాద్‌లోని ప్రముఖ విద్యా సంస్థ మాస్టర్ మైండ్స్ విద్యార్థిని బి.లక్ష్మిప్రసన్న 400 మార్కులకుగాను 380 మార్కులు సాధించి అఖిల భారత స్థాయిలో టాపర్‌గా నిలిచిందని బ్రాంచ్ అకాడమిక్ ప్రిన్సిపల్ ఆంజనేయరెడ్డి, అడ్మిన్ ఇంఛార్జిఉలు వెంకటేశ్వర రావు, వలి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాస్టర్ మైండ్స్ విద్యా సంస్థ అత్యున్నత బోధనా విధానం, క్రమశిక్షణే విద్యార్థుల విజయానికి కారణమన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు.

మహాధర్నాను జయప్రదం చేయండి

తుర్కయంజాల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్రకమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని ఇబ్రహీంపట్నం ఆర్డిఓ కార్యాలయంముందు తుర్కయంజాల్ ప్రజాసంఘాల పోరాట వేదిక, జిల్లా నాయకులు పగడాల యాదయ్య ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదలందరితో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేసి సూపరింటెండెంట్ అమర జ్యోతికి వినతి పత్రంతోపాటు దరఖాస్తులు అందజేశారు. అనంతరం ఇళ్ల స్థలాల సాధనకై ఫిబ్రవరి 9న ఇందిరాపార్క్ దగ్గర జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్, ఐద్వా జిల్లా కార్యదర్శి సుమలత, స్థానిక నాయకులు టీ, నర్సింహ, ఐ.భాస్కర్, కె.వెంకటకృష్ణ, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మలక్‌పేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఎన్.చైతన్య పేర్కొన్నారు. మలక్‌పేట నల్గొండ చౌరస్తాలోని ఆయేషా ఎడ్యుకేషల్ సొసైటీలో సెంచురి ఆసుపత్రివారు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇఎన్‌టి, హెడ్, నెక్ సర్జన్ డాక్టర్ చైతన్య, ఇతర విభాగాలకు చెందిన వైద్యుల బృందం శిబిరానికి విచ్చేసిన ప్రజలక వైద్య పరీక్షలను నిర్వహించి రోగాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవనశైలి మార్పులే ప్రధాన కారణమని, వైద్యుల సూచనలమేరకు మందులు వాడాలని, జీవన శైలి మెరుగుపర్చుకోవాలన్నారు. దీంతో ఒత్తిడి తగ్గి రక్తపోటు నియంత్రణలో ఉంటుందన్నారు.

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు డబల్ బెడ్ రూంలు ఇవ్వాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా

అబ్దుల్లాపూర్‌మెట్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంముందు ధర్నా, అనంతరం నయీబ్ తహసీల్దార్ వేణుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి రాగిడి వెంకట్ రాములు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా, అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, స్థలం ఉన్నవారికి ప్రబుత్వం ప్రకటించినట్లుగా 3 లక్షల రూపాయలు, డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని అబ్దుల్లాపూర్‌మెట్ మండల కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. పేదలకు ఇళ్లస్థలాలు ఇచ్చేంతవరకు వారి పక్షాన ఎర్ర జెండా నిలబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గోరేంకల నరసింహ, మత్స్యకార్మిక సంగం రాష్ట్ర అధ్యక్షులు, సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ, గుండె శివ, శ్రీశైలం, సర్వయ్య, మల్లయ్య, సర్వర్ అనిత, జంగయ్య, శివ మైసమ్మ వసంత స్వరూప, పాల్గొన్నారు.

వేగవంతంగా అభివృద్ధి పనులు: మంత్రి

పార్క్ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కార్పొరేటర్ రాధాధీరజ్ రెడ్డి

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: డివిజన్ పరిదిలో వేగవంతంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని విద్యా శాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి,ఆర్కేపురం కార్పొరేటర్ రాధాధీరజ్ రెడ్డి పేర్కొన్నారు. ఆర్కే పురం డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీలోని పార్క్ సుందరీకరణ పనులకు మంత్రి, కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. గ్రీన్‌హిల్స్ కాలనీలో పార్క్ సుందరీకరణ పనులకు రూ.30 లక్షలు జిహెచ్ఎంసి నిధులతో పనులు త్వరలోనే ప్రారంభమవుతాన్నారు. ప్రజలకు అవరమైన వసతులు కల్పించడానికి నిధులు కేటాయిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నాగేష్, బిజెపి, బిఆర్ఎస్ నాయకులు, నాయకురాలు, గ్రీన్‌హిల్స్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

నా స్థాయి గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్ నేతలకు లేదు: శంకర్‌రెడ్డి

బిఆర్ఎస్ నాయకుల తీరును ఎండగడుతున్న శంకర్‌రెడ్డి

సరూర్‌నగర్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: రాజకీయాల్లో నా స్థాయి గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్ నాయకులకు లేదని తెలంగాణ రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకుడు, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి స్పష్టం చేశారు. పాలకులపని తీరును ప్రశ్నించిన తనపై బిఆర్ఎస్ నాయకులు అవాకులు, చెవాకులు పేలుతూ ఇష్టానుసారంగా మాట్లాడిన వైనంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడున్నర దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో ఉన్న తాను నాడు ఇంద్రారెడ్డి హోం మంత్రిగా ఉన్న సమయంలోనే రెండు దఫాలుగా సింగిల్ విండో ఛైర్మన్‌గా పని చేశాననీ అంతే కాకుండా బాలాపూర్ వార్డు మెంబర్‌గా తన తల్లిని గెలిపించుకొని సత్తా చాటానన్నని తెలిపారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమనీ అయితే ఎన్నికల్లో ఓడితే స్థాయి ఉండదా? అని ఆయన ప్రశ్నించారు. స్వార్థం కోసం మీ మాదిరిగా పార్టీలు మారే నాయకుడిని కానని ఎద్దేవా చేశారు. తనపై చేసిన ఆరోపణలను నిరూపించకుంటే పరువు నష్టం దావా వేస్తానని శంకర్‌రెడ్డి హెచ్చరించారు.

డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి : కార్పొరేటర్ బండారు శ్రీవాణి

సిసి రోడ్డు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి తదితరులు

రామంతాపూర్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : రామంతాపూర్ డివిజన్ సమగ్రాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నామని స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం పాత రామంతాపూర్‌లో అంబేద్కర్ భవన్‌నుంచి శ్రీనగర్‌కాలనీ కమ్యూనిటిహాల్ వరకు కొత్తగా వేస్తున్న సిసి రోడ్డు పనులను అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తిచేసేందుకు తగుచర్యలు తీసుకుంటున్నామన్నారు. రోడ్డు పనుల విషయంలో నాణ్యత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ నాగమణి, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేందర్, బొడ్డుపల్లి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ బాలు నాయక్‌కు మాతృ వియోగం

సరూర్‌నగర్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ కార్పొరేషన్ 13వ డివిజన్ కార్పొరేటర్, కాంగ్రెస్ నాయకుడు నేనావత్ బాలు నాయక్‌కు మాతృ వియోగం కలిగింది. అనారోగ్య కారణాలతో ఆమె గురువారం రాత్రి మృతి చెందారు. ఈ మేరకు సమాచారం అందుకున్న బడంగ్‌పేట్ మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, కార్పొరేషన్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్ బండారి మనోహర్, ఎర్ర జైహింద్ తదితరులు బాలునాయక్ తల్లి భౌతికకాయానికి నివాళులర్పించి పరామర్శించారు.

వికలాంగుల హాస్టళ్ల సమస్యల పరిష్కరానికి కృషి : వాసుదేవరెడ్డి

సమస్యలు పరిష్కరించాలని ఛైర్మన్ వాసుదేవరెడ్డికి వినతి పత్రాన్ని సమర్పిస్తున్న వికలాంగులు

మలక్‌పేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: వికలాంగుల హాస్టళ్లలో పలు సమస్యలను ప్రస్తావిస్తూ శుక్రవారం మలక్ పేట వికలాంగుల సంక్షేమ భవన్‌లో ఛైర్మన్ కార్యాలయంలో పలువురు వికలాంగులు రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ డా. కె.వాసుదేవరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత జిల్లా సంక్షేమ శాఖ అధికారి మోతి గారితో ఫోన్లో మాట్లాడి విద్యార్థులు ఎదొర్కొంటున్న సమస్యలను వారికి వివరించారు. చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఛైర్మన్‌కు వికలాంగులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, బాబు రావు, వెంకట్ రెడ్డి, నర్సింహులు, రాజేశ్వరి, రత్న తదితరులు పాల్గొన్నారు.

పెంచిన ఇంటి పన్నులు తగ్గించాలి : డిసిసి అధ్యక్షుడు చల్లా

సరూర్‌నగర్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో పేద, మధ్య తరగతి ప్రజలకు భారంగా మారిన ఇంటి పన్నులను తగ్గించాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. కార్పొరేషన్‌లో భారీగా ఉన్న ఇంటి పన్నులను నిరసిస్తూ వాటిని తగ్గించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బడంగ్‌పేట్ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ అధ్యక్షుడు పెద్దబావి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్‌లో ఎక్కువ మంది పేద మధ్య తరగతి ప్రజలే ఉన్నారనీ అయితే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మొత్తంలో రిజిస్ట్రేషన్ల విలువను, ఇంటి పన్నులను పెంచడం జరిగిందని అన్నారు. దీంతో ప్రజలు సంపాదించిన దాంట్లో ఎక్కువ శాతం పన్నులు కట్టడానికి పోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేషన్‌లో పాత విధానంలోనే ఇంటి పన్నులు విధించి వసూలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రజలపై పన్నుల భారం తగ్గించాలి: పారిజాత

కార్పొరేషన్‌లో ప్రజలకు పెను భారంగా మారిన ఇంటి పన్నులను తగ్గించాలని మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. ధర్నాలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు గతంలో ఇంటి పన్నులు తగ్గించాలని ధర్నాలు చేసిన వారే బిఆర్ఎస్‌లోకి వెళ్ళగానే ఆ విషయమే మరిచారని ఆరోపించారు. దీంతో ప్రజలను సైతం మోసం చేసిన వారవుతున్నారని ఆమె విమర్శించారు. కార్పొరేషన్ నిధులతో మాత్రమే అభివృద్ధి పనులు చేస్తూ శిలాఫకాల ప్రారంభానికే పరిమితవుతున్నారని ఆమె పాలకులను విమర్శించారు. మేయర్‌గా ఎన్నికైన కొత్తలోనే తాను పన్నులు తగ్గించాలని ఫైనాన్స్ ఛైర్మన్ రాజేశం గౌడ్‌ను కోరడం జరిగిందని ఆమె గుర్తు చేశారు. ధర్నా అనంతరం కాంగ్రెస్ నాయకులు కార్పొరేషన్ మేనేజర్‌కు ఒక వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, భాగ్యనగర్ వైస్ ఛైర్మన్ బంగారు బాబు, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, రాళ్ళగూడెం సంతోష శ్రీనివాస్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, గట్టు బాలకృష్ణ, బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, సుభాన్ యాదవ్, అమృతానాయుడు, వెంకటేశ్‌గౌడ్, కీసర యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో ప్రసంగిస్తున్న నర్సింహారెడ్డి: చిత్రంలో మేయర్ పారిజాత, దేప భాస్కర్‌రెడ్డి, ఏనుగు జంగారెడ్డి తదితరులు

ఉప్పల్ కాంగ్రెస్ కమిటి కార్యవర్గం ఎన్నిక

నియామక పత్రాలు అందజేస్తున్న పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : ఉప్పల్ డివిజన్ కాంగ్రెస్ కమిటి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉప్పల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడు మందముల్ల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్ సమక్షంలో కొత్తకమిటిలను నియమించారు. ఉప్పల్ డివిజన్ కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రసిడెంట్‌గా గండు భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షునిగా పోలిశెట్టి సుధాకర్, మహంకాళి రాజు, ప్రధాన కార్యదర్శిగా తుమ్మల దేవిరెడ్డి, సంయుక్త కార్యదర్శిగా జి.మధుబాబు, మాశెట్టి రాఘవేంద్ర, కార్యనిర్వహక కార్యదర్శిగా గొరిగె మహేష్, పాలడుగు లక్ష్మణ్, కార్యదర్శిగా ఎం.సంతోష్‌రెడ్డి, ఎరుపు రాజేష్, మైసి శ్రీనులను నియమించినట్లు కమిటి అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీని డివిజన్ స్థాయిలో మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ పన్నాల వినతి

ఎండి దానకిషోర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న పన్నాల

తార్నాక, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: తార్నాక, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: మల్లాపూర్ డివిజన్‌లోని ఆయా చోట్ల దీర్ఘకాలికంగా ఉన్న డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ జలమండలి ఎండి దానకిషోర్‌కు స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. ఓల్డ్ మల్లాపూర్‌లో శిథిలావస్థకు చేరిన డ్రైనేజీ పైపు లైన్ల స్థానంలో కొత్తవి వేసేందు, డ్రైనేజీ సిల్ట్ తీసిన తరువాత చెత్తను జలమండలి సిబ్బంది తొలగించడంలేదని, గత కొన్ని నెలలుగా జలమండలికి వివిధ సమస్యలపై పలు మార్లు వినతులు ఇచ్చినా వారు పట్టించుకోవడంలేదని ఎండికి వినతిపత్రాన్ని అందజేశారు.

కంటి వెలుగులో పరీక్షలు చేయించుకొని కళ్ల అద్దాలు తీసుకున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

ఓల్డ్ మల్లాపూర్‌లో నిర్వహిస్తున్న కంటి వెలుగు సెంటర్‌ను కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పరిశీలించి రోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన స్వయంగా కళ్ల పరీక్షలు చేయించుకొని అద్దాలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డా. మాధవి, డా. గీత, అజిత్‌కుమార్, సరిత, అనుష, గీత, ఆశ, వెంకటేష్, ఊర్మిల, ప్రవీణ్, రఘు బుసాని, రాపోలు శ్రీనివాస్, శ్రీకాంత్, మొండ రఘు తదితరులు పాల్గొన్నారు.

తేజజ్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

సరూర్‌నగర్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: అన్ని రంగాల కార్మికులను ఆదుకోవడానికి కృషి చేస్తానని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీ